# ఘనంగా స్వపరిపాల దినోత్సవం

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ




**నల్లగొండ ,ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిప్పర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల నందు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ముఖ్యమంత్రిగా పి. హరి, మినిస్టర్ గా అనిల్ కుమార్, కలెక్టర్ గా పి సౌజన్య, అడిషనల్ డైరెక్టర్ గా రక్షిత,డీఈవోగా , పి వర్షిత, ఎంఈఓ గా జి గోపీచంద్, ఎంపీడీవో గా ఎం ఇందు, ఎమ్మార్వోగా ఎన్ .అఖిల, ప్రిన్సిపాల్ గా ఎస్ శ్రావ్య, వివిధ సబ్జెక్టులకు ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వర్తించారు . మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ అపర్ణ మాట్లాడుతూ ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి తమ విధులు సక్రమంగా నిర్వహించారని ఉపాధ్యాయుల సమస్యల పట్ల చక్కగా తమ భావాలను వ్యక్తపరచారని తెలిపారు అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతుల ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్ లో వంగూరి రాఖీ నవ్యశ్రీ ఘనవిజయం



**నల్లగొండ ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 25వ డివిజన్ నుంచి బిజెపి అభ్యర్థినిగా పోటీ చేసి తన ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. ఈ గెలుపుతో డివిజన్ లో బిజెపి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలక వ్యాఖ్యలు




**షాద్‌నగర్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రగతికి చోటు కల్పించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించిన పోలీసు, అధికారులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు."బడుగు వర్గాలకు, మైనార్టీలకు, అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాం. వార్డుల వారీగా చేసిన అభివృద్ధి పనులే పార్టీ విజయానికి కారణం" అని ఆయన పేర్కొన్నారు.ఓడిపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని, ప్రజల్లో ఉండి మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలు పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని, న్యాయంగా పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.

# నెక్సస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నారాయణఖేడ్ పట్టణంలోని నెక్సస్ టెక్నో ప్రైవేట్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను శుక్రవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులందరు తమ కుటుంబ సభ్యుల సహకారంతో కొత్తకొత్తవి కనిపెట్టి అందరిని అలరించారు.నర్సరీ చదువుతున్న ఇనాయా సదాఫ్, యూస్ర ఆనాం చిన్నారులు తయారు చేసిన ఆవిష్కరణలకు అందరు అభినందించారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ హస్తగతం

**నల్లగొండ ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లో గాను
27 చోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ 09 స్థానాలకే పరిమితం కాగా, , బీజేపీ 4 డివిజన్లలో, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 4 డివిజన్లలో ఎంఐఎం 2 డివిజన్లలో ఇతరులు రెండు డివిజన్ల లో గెలుపొందాయి. ఈ భారీ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల బాణసంచా పేలుళ్ళ, మిఠాయిల పంపిణీతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

**డివిజన్లో వారిగా వివరాలు**

1వ డివిజన్ ఆలకుంట్ల నాగరాజు కాంగ్రెస్, 2వ డివిజన్ పి యాదయ్య బిఆర్ఎస్, 3వ డివిజన్ పేర్ల మల్లేశ్వరి బీఆర్ఎస్, 4వ డివిజన్ రత్నగిరి తారకమ్మ బీఆర్ఎస్, 5వ డివిజన్ పున్న జ్ఞానేశ్వరి కాంగ్రెస్, 6వ డివిజన్ కుందూరు దీపిక బీఆర్ఎస్, 7వ డివిజన్ మారగోని భవాని బి ఆర్ ఎస్, 8వ డివిజన్ సంతోషిణీ కాంగ్రెస్, 9వ డివిజన్ భగవత్ దీప్లా నాయక్ బీఆర్ఎస్, పదవ డివిజన్, 10వ డివిజన్ పిల్లి కృష్ణంరాజు ఏఐఎఫ్బి ,11వ డివిజన్ పాలకూరి సుమలత ఏఐఎఫ్బి,, 12వ డివిజన్ మామిడి క్రాంతి కుమార్ కాంగ్రెస్, 13వ డివిజన్ గుమ్మల జానకి కాంగ్రెస్, 14వ డివిజన్ బొజ్జ శంకరయ్య కాంగ్రెస్, 15వ డివిజన్ డి రమేష్ బి ఆర్ ఎస్, 16వ డివిజన్ పెరిక స్వాతి కాంగ్రెస్, 17వ డివిజన్ మందడి లిఖిత బిఆర్ఎస్, 18వ డివిజన్ ఆలకుంట్ల ఝాన్సీ రాణి ఏఐఎఫ్బి, 19వ డివిజన్ గోగుల గణేష్ కాంగ్రెస్, 20 డివిజన్ అల్లి సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్,21 డివిజన్ మహమ్మద్ ఇబ్రహీం కాంగ్రెస్, 22వ డివిజన్ అమీనా ఫర్వీన్ కాంగ్రెస్, 23వ డివిజన్ మహమ్మద్ మహబూబ్ అలీ కాంగ్రెస్, 24వ డివిజన్ గోపగాని స్వాతి బిఆర్ఎస్, 25వ డివిజన్ వంగూరి నవ్యశ్రీ బిజెపి, 26వ డివిజన్ గౌస్యాబేగం ఇతరులు, 27వ డివిజన్ ఎస్ రేవతి బిజెపి, 28వ డివిజన్ జి పుష్పలత కాంగ్రెస్, 29వ డివిజన్ ఖాజా నదీమ్ ఎంఐఎం, 30 డివిజన్ మారగాని నవీన్ కుమార్ కాంగ్రెస్, 31 డివిజన్ కౌసర్ కాంగ్రెస్, 32వ డివిజన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్, 33వ డివిజన్ రేగట్టే అండాలు కాంగ్రెస్, 34వ డివిజన్ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్, 35వ డివిజన్ ఇటికల మంగమ్మ కాంగ్రెస్, 36వ డివిజన్ గంట్ల అనంతరెడ్డి ఇతరులు, 37వ డివిజన్ రామగిరి అఖిల్ బిజెపి, 38 వ డివిజన్ బోయినపల్లి వేదశ్రీ కాంగ్రెస్, 39 వ డివిజన్ దాసరి సాయికుమార్ బిజెపి, 40 డివిజన్ బొడ్డుపల్లి లక్ష్మీ కాంగ్రెస్, 41వ డివిజన్ కేసాని వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్, 42వ డివిజన్ అల్లి నాగలక్ష్మి ఏఐఎఫ్బి, 43వ డివిజన్ ఎండి ఖలీల్ కాంగ్రెస్, 44వ డివిజన్ మహమ్మద్ ఇర్ఫాన్ అహ్మద్ కాంగ్రెస్, 45వ డివిజన్ మహమ్మద్ అష్రఫ్ అలీ, 46 డివిజన్ మొహమ్మద్ రఫీ ఉద్దీన్ ఎంఐఎం, 47వ డివిజన్ అబ్బ గోలి కవిత కాంగ్రెస్, 48వ డివిజన్ ఈయామ కవితా రాణి కాంగ్రెస్.

# ధర్మపురి ఫలితం చారిత్రాత్మకం

- -ధర్మపురిలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్..
- -15 కు 15 కాంగ్రెస్ వే..కుదేలైన బిఆర్ఎస్ శభాష్ అడ్లూరి...
- -మంత్రి అడ్లూరికి ధర్మపురి ప్రజల బ్రహ్మరథం
- -కాంగ్రెస్ కు ధర్మపురే ఇక రోల్ మోడల్...
- -ధర్మపురి ఫలితం రాష్ట్రానికే దిశ నిర్దేశం...



**ధర్మపురి, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికాయి. రాష్ట్ర స్థాయిలో విస్తృత ప్రాధాన్యం సంతరించుకున్న ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి, మొత్తం 15 వార్డులకు గాను 15 స్థానాలను కైవసం చేసుకుని క్లీన్‌స్వీప్ నమోదు చేసింది. దీంతో రాజకీయ నేతలు విశ్లేషకుల చూపు. ధర్మపురి పై పడింది. మనసున్న మారాజు అందరివాడు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రజలతో మమేకమై, అన్నా అంటే నేనున్నానని మానసిక కార్యకర్తల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతూ, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి ఫలితమే ధర్మపురి మున్సిపల్ ఎన్నికల క్లిన్ స్లీప్. మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో మొన్నటి వరకు అధికార పార్టీలో ఉన్న బిఆర్ఎస్ ఈరోజు అడ్లూరి లక్ష్మణ్ ముందు జాడ పత్త లేకుండా పోయింది. బీఆర్ఎస్ పార్టీకి ఇది ఊహించని ఘోర పరాభవం. ధర్మపురి ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్, ఒకప్పుడు కంచుకోటగా భావించిన ధర్మపురిలో కాంగ్రెస్ విజయం సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అంతో ఇంతో పోటీలో ఉంటది అనుకున్న బిఆర్ఎస్ పార్టీ పతనం ధర్మపురి నుంచే మొదలైంది అన్న సంకేతాలు ఆ పార్టీ నేతలకు ధర్మపురి వెళ్లాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ఎన్ని విమర్శలు చేసినప్పటికీ, ప్రజలు మాత్రం ధర్మం -- న్యాయం వైపు నిలిచారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ధర్మపురి ప్రజల మనసును గెలుచుకున్నాయి. ఇంటింటికీ చేరిన సంక్షేమం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించడం వల్ల కాంగ్రెస్ పై ప్రజలకు విశ్వాసం మరింత బలపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలనకు ఈ ఫలితాలు అద్దం పట్టాయి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మార్గదర్శకత్వంలో పార్టీ తీసుకున్న ప్రజానుకూల నిర్ణయాలు, భరోసా హామీలు ఇప్పుడు ఫలితాల రూపంలో కనిపిస్తున్నాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. అలాగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే సూచనల మేరకు రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా నిలబడి పట్టం కట్టారని స్పష్టం చేశారు. ధర్మపురిలో ఈ విజయం కేవలం ఎన్నికల ఫలితం మాత్రమే కాదు, ప్రజల ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా మారింది. "మాట కాదు -- చేతలు కావాలి" అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు ఈ ఫలితాల ద్వారా సమాధానం ఇచ్చారని స్థానికులు అంటున్నారు. రోడ్లు, తాగునీరు, పింఛన్లు, మహిళా సంక్షేమం, విద్యా సహాయం వంటి అంశాల్లో ప్రభుత్వం చూపిన చిత్తశుద్ధే కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిందని విశ్లేషణ. ధర్మపురి ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేసే సంకేతంగా భావిస్తున్నారు. కాంగ్రెస్ పాలనపై పెరుగుతున్న విశ్వాసానికి, బీఆర్ఎస్ పట్ల తగ్గుతున్న ఆదరణకు ఇది స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. ఒక మాటలో చెప్పాలంటే -- ధర్మపురి తీర్పు కాంగ్రెస్ కు కేవలం విజయం కాదు, ప్రజల హృదయాలపై సాధించిన రాజకీయ ముద్రగా చరిత్రలో నిలిచిపోనుంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, చాలా చోట్ల మిశ్రమ ఫలితాలు నమోదయ్యాయి. కొన్ని చోట్ల కాంగ్రెస్, కొన్ని చోట్ల బీఆర్ఎస్, మరికొన్ని చోట్ల ఇతర పార్టీలు ఆధిపత్యం చూపినప్పటికీ, ఎక్కడా కూడా ధర్మపురి లాంటి సంపూర్ణ ఆధిపత్యం కనిపించలేదు. ఎక్కువ మున్సిపాలిటీల్లో హంగ్ ఫలితాలు, స్వల్ప మెజారిటీలు మాత్రమే నమోదు కాగా, 100 శాతం క్లీన్‌స్వీప్ అనేది అరుదైన ఘట్టంగా మిగిలింది. ఈ నేపథ్యంలో ధర్మపురి ఫలితం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. గత కొన్ని ఏళ్లలో ఏ మంత్రి నియోజకవర్గంలోనూ ఒకే పార్టీ మొత్తం స్థానాలను కైవసం చేసుకున్న ఉదాహరణలు చాలా అరుదు. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన మంత్రుల సొంత నియోజకవర్గాల్లో కూడా విభజిత ఫలితాలే ఎక్కువగా కనిపించాయి. కానీ ధర్మపురిలో మాత్రం ప్రజలు ఎలాంటి సందేహాలకు తావు లేకుండా, ఏకగ్రీవంగా కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. ఇది సాధారణ రాజకీయ విజయం కాకుండా, ప్రజాభిప్రాయంలో వచ్చిన స్పష్టమైన మార్పుకు ప్రతీకగా మారింది. ఇప్పటివరకు ధర్మపురి రాజకీయ చరిత్రను తిరగేస్తే, ఇంత ఏకపక్ష ఫలితం ఎప్పుడూ నమోదు కాలేదనే చెప్పాలి. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీలు తీవ్రంగా ఉండేవి, ఫలితాలు కూడా తేడాతోనే ఉండేవి. కానీ ఈసారి ప్రజలు కేవలం పార్టీ గుర్తు చూసి కాకుండా, పాలన చూసి తీర్పు ఇచ్చారు. "వాగ్దానాలు కాదు -- అమలు కావాలి" అనే భావనతో, సంక్షేమ పథకాలు నేరుగా తమ జీవితాలను తాకాయని భావించిన ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. రాష్ట్ర రాజకీయాల పరంగా చూస్తే, ఈ ఫలితాలు ఒక రకంగా ట్రెండ్ సెట్ చేసినట్లుగా మారాయి. ఇతర నియోజకవర్గాల్లో ఇంకా రాజకీయ సమీకరణాలు మారుతూ ఉండగా, ధర్మపురి మాత్రం స్పష్టమైన సందేశం ఇచ్చింది -- ప్రజల నమ్మకం సంపాదిస్తే రాజకీయ గెలుపు ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పనితీరుపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసమే ఈ విజయంలో ప్రధాన బలంగా మారింది. ఈరోజు లైవ్ ఫీడ్‌బ్యాక్‌లో కూడా ధర్మపురి పేరు ప్రత్యేకంగా వినిపిస్తోంది. రాజకీయ విశ్లేషకులు దీన్ని "మినీ అసెంబ్లీ ఫలితం"గా అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే ఇది కేవలం ఒక మున్సిపాలిటీ గెలుపు కాదు -- రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పాలనపై ప్రజల మూడ్‌ను ప్రతిబింబించే సంకేతంగా మారింది. ఒక మాటలో చెప్పాలంటే, ధర్మపురి ఫలితం ఇకపై తెలంగాణ రాజకీయాల్లో తరచుగా ఉదాహరణగా చెప్పుకునే చరిత్రాత్మక మైలురాయిగా నిలవబోతోంది.

